రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అక్రమ కట్టడాల కూల్చివేత

ఫుట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త: ఫుట్‌కేసర్ మండలంలోని ప్రతాప సింగారంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేసినట్లు మండల రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 378లో పలు చోట్ల కొందరు వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రెవెన్యూ అధికారులు శుక్రవారం జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని రెవెన్యూ అధికారులకు అక్రమార్కులకు స్పష్టం చేశారు.

ప్రతాప సింగారంలో అక్రమ కట్టడాలను జేసీబీ యంత్రం సహాయంతో కూల్చివేయిస్తున్న రెవెన్యూ అధికారులు

రంగారెడ్డి కలెక్టరేట్‌కు బస్సు సౌకర్యం కల్పించండి

ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన బండలేమూర్ మాజీ సర్పంచ్ కృష్ణ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు వెంటనే స్పందించి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ కొరారు. ఈ సమస్యపై శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాభవన్‌లో అధికారులకు ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. నగరంలోని లకిడికాపూల్‌లో ఉన్నప్పుడు బస్సు, మెట్రో ట్రైన్ సౌకర్యం ఉండేదని ఇబ్రహీంపట్నం మండలంలోని కొంగర కలాన్‌లో నూతనంగా ఏర్పాటయిన తరువాత రావాణ సౌకర్యం లేదని అన్నారు. కొంగరకలాన్‌లో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషకరమని వివిధ సమస్యలతో వచ్చే ప్రజలకు ఇబ్బందులకు గురికాకుండ ఇబ్రహీంపట్నం నుండి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి ప్రతి గంటకు ఓట్రిప్పు నడిచేలా ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

ఆసుపత్రిలో గుజరాత్, యూపీ డాక్టర్లతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు

చందన్‌వెల్లి ఆసుపత్రిని సందర్శించిన గుజరాత్,యూపీ డాక్టర్ల బృందం

షాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ నుండి నేషనల్ క్వాలిటీ ఆస్యూరెన్స్ నిమిత్తం ఉత్తర్‌ప్రదేశ్ నుండి డాక్టర్ రాజేష్‌పటేల్, గుజరాత్ నుండి డాక్టర్ శ్రీధర్‌రావు శుక్రవారం మండల పరిధిలోని చందన్‌వెల్లి ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మౌళిక వసతులు, రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు.

షాబాద్ ప్రాథమిక ఆసుపత్రికి మహర్దశ

కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న షాబాద్ ప్రాథమిక ఆసుపత్రికి మహర్థశ రాబోతుంది. సెర్చ్ సంస్థ ద్వారా షాబాద్ ఆసుపత్రికి కావాల్సిన మరమ్మత్తులు, నూతన హంగులతో ఆదునీకరణ చేయడానికి ఈసంస్థ ముందుకువచ్చింది. శుక్రవారం జిల్లా వైద్యాధికారి వెంకటేశ్ వరరావు, డిప్యూటి డీఎం హెచ్‌వో దామోదర్, ఎంపీడీవో అనురాధ, సర్పంచ్ తమ్మలి సుబ్రమణేశ్వరీరవీందర్‌లు ఆసుపత్రిని సందర్శించి మరమ్మత్తులు ఎక్కడెక్కడ చేయాలని వారు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ షాబాద్ ప్రాథమిక ఆసుపత్రిని అన్ని హంగులతో సుందరీకరణ చేసేందుకు సెర్చ్ సంస్థ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వరలక్ష్మి, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్టీసి ఉద్యోగులకు క్రీడాపోటీలు

ఆరు డిపోలకు చెందిన వారికి పోటీలు పాల్గొన్న హైదరాబాద్ జోన్

హకీంపేట్ ఆర్టీసి డిపో ప్రాంగణంలో క్రీడాపోటీలను ప్రారంభించిన హైదరాబాద్ జోన్ ఇడి వెంకటేశ్వర్లు, పాల్గొన్న పలువురు అధికారులు

శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త

హకీంపేట్ ఆర్టీసి డిపో ప్రాంగణంలో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఆరు డిపోలకు చెందిన ఆర్టీసి ఉద్యోగులకు క్రీడా పోటీలు జరిగాయి. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని హకీం పేట్ ఆర్టీసి డిపోలో ఆరు డిపోలకు చెందిన ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించారు. స్పోర్ట్స్ మీట్ ఖోఖో, కబడ్డీ, షటిల్ పోటీలను నిర్వహించారు. దీనికి ముఖ్య అథితిగా హైదరాబాద్ జోన్ ఎక్జిక్యూటీవ్ డైరక్టర్ వెంకటేశ్వర్లు విచ్చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. మహిళా కండక్టర్లకు ఖోఖో, పురుషులకు కబడ్డీ, షటిల్ పోటీలు జరిగి చెంగిచర్ల, రాణిగంజ్, కంటోన్మెంట్, ఉప్పల్, కుశాయిగూడ,హకీంపేట్ డిపోలకు (ఉద్యోగులు) పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా హైద రాబాద్ జోన్ ఇడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆటల పోటీలు నిర్వహించటం వల్ల ఉద్యోగులకు ఉల్లాసంగ, ఆరోగ్యంగ ఉంటారని అన్నారు. ఈ ఆటలు అన్ని డిపోల జట్లు వచ్చి పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ ఆరు డిపోల నుంచి బెస్ట్ క్రీడాకారులను ఎంపిక చేసి రీజియన్ స్థాయిలో పాల్గొనేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపోమేనేజర్లు, అసిస్టెంట్ డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు డిప్యూటీ రిజనల్ మేనేజర్ భీమ్‌రెడ్డి, హకీంపేట్ డిపో మేనేజర్ భవభూతి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. వివిధ డిపోలకు చెందిన ఉద్యోగులు క్రీడాపోటీల్లో పలువురు పాల్గొన్నారు. హకీంపేట్ డిపో ఆర్టీసి అధికారులు, సిబ్బంది,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీజ్ చేసిన వాహనాల వేలం

మేడ్చల్, డిసెంబర్ 15. ప్రభాతవార్త ఃమేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు అక్రమ మద్యం రవాణ కేసులల్లో సీజ్ చేసిన వాహనాలను నేడు వేలం వేయనున్నట్లు మేడ్చల్ ఎక్సైజ్ సీఐ నవనీత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నేడు ఉదయం 11 గంటలకు మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల బహిరంగ వేలం నిర్వయించనున్నామని, ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో పాల్గొనాలని సీఐ కోరారు.

ఇస్తేమ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

పరిగి డిసెంబరు15,ప్రభాతవార్త : పరిగిలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి డిసెంబరు 30లోగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.జనవరి 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముస్లిం మత పెద్దలు, అధికారులలో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులకు,మత పెద్దలు సమన్వయంతో పని చేస్తూ ఇస్తేమ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు.ఇస్తేమా కార్యక్రమానికి లక్షలాది మంది హాజరు అవుతున్న నేపథ్యంలో డివైడర్లతో కూడిన విస్తీర్ణమైన రోడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కాకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇస్తేమా కార్యక్రమం విజయవంతం దిశగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంచినీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ తెలిపారు.విద్యుత్తు అంతరాయం లేకుండా తగినన్ని ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పారిశుధ్య పనుల విషయంలో పెద్ద మొత్తంలో సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిపిఓకు సూచించారు. ప్రతిరోజు సంబంధిత అధికారులు తమకు నిర్దేశించిన పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని పనులకు రైతులు సహకరించేలా ఒప్పించి ఏమైనా నష్టం జరిగిన క్రమంలో రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో విజయ్ కుమారి,డిఎండబ్ల్యూఓ సుధారాణి,డిపిఓ తరుణ్ కుమార్, మిషన్ భగీరథ ఇఇ శ్రీనివాస్ బాబు, తహసీల్దార్ ఆనంద్ కుమార్,ముస్లిం పల్ కమిషనర్ శ్రీనివాసన్, పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఇస్తేమ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నేడు జిల్లా కలెక్టరేట్‌లో నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా ఏర్పాటు

మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 15, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో గల నిరుద్యోగ యువతి,యువకులకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో శనివారం జాబ్ మేళా జరుగుతుందని యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై. నిర్మల సూచించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ శనివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా జరుగుతుందన్నారు. రిలయన్స్ జియో హైదరాబాద్ కంపెనీ వారు జియో పాయింట్ అసిస్టెంట్ మేనేజర్, ఎంటర్‌ప్రైసెస్ సెల్స్ ఆఫీసర్స్, జియో డిజిటల్ సెల్స్ ఎక్జిక్యూటీవ్ పోస్టులకు నియామకం కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నారని అన్నారు.

విద్యా అర్హత ఇంటర్, ఐటిఐ డిప్లోమా, ఏదైనా డిగ్రీ ఉన్న వారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్హత ఆసక్తిగల యువతీ, యువకులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐసి.జిఒవి.ఇన్ పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుని హాజరు కావాలని, హెచ్ఆర్ ప్రతినిధులచే ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు. మరిన్ని వివరాలకు 7386809422ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల సూచిం చారు. వేతనాలు ఏడాదికి 93వేల నుంచి 2.5.లక్షల వరకు ఉంటుం దని వివరించారు. ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, అల్వాల్ సొసైటీ మాజీ చైర్మన్ దశమంత్‌రెడ్డి,పలువురు నాయకులు రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబును కలిసి అభినందనలు తెలిపిన దృశ్యం

మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డి.శ్రీధర్‌బాబును, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌లను తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, అల్వాల్ సొసైటీ మాజీ చైర్మన్ టి.దశమంత్‌రెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి అభినం దనలు తెలియజేశారు. శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి మర్యాద పూర్వ కంగ కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. దీనిలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు జగదీశ్‌గౌడ్, భౌరంపేట్ మధుసూదన్‌రెడ్డి, వీరన్న గారి భోజిరెడ్డి, చింతల మల్లారెడ్డిలు కూడ పాల్గొన్నారు.

మధ్యాహ్నం దాటక ముందే వ్యవసాయ కార్యాలయాలు మూత

అధికారుల నిర్లక్షంతో కార్యాలయాల ముందు పడిగాపులు కాస్తున్న రైతులు
అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్

పెద్దేముల్ వ్యవసాయ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

పెద్దేముల్, డిసెంబరు 15, ప్రభాతవార్త: మధ్యాహ్నం దాటకముందే వ్యవసాయ కార్యాలయాలు మూసి ఉంచడంతో రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. సంబందిత అధికారుల నిర్లక్షంతో కార్యాలయాల ముందు రైతులు పడిగాపులు కాస్తున్న పట్టించుకునేనాథుడేలేరని ఏకరువు పెడుతున్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం మద్యాహ్నం 12 గంటలకే మూసి ఉండటంతో బండపల్లి, తట్టెపల్లి, జనగాం, గాజీపూర్, గోపాల్‌పూర్, ఇందూరు తదితర గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిన సంబందిత వ్యవసాయ అధికారుల నిర్లక్షంతో పథకం నీరుగారిపోతోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించడానికి పత్తి, వరి పంటలకు సంబందించిన టోకెన్లతో పాటు రైతుబందు, రైతు బీమా తదితర వాటి కోసం తాము కార్యాలయానికి వచ్చామని, కాని కార్యాలయం మూసి ఉంచడంతో తాము ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సంబందిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా, వాటిని బేఖాతరు చేస్తున్నారని వాపొతున్నారు. సమావేశాల పేరిట వ్యవసాయ అధికారులు కాలయాపన చేస్తు రైతులకు ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు ఉండి రైతుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్న సంబందిత అధికారులు నిర్లక్షం వహిస్తు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిర్లక్షం వహిస్తు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబందిత అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిచో మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

అయ్యప్ప స్వాములు జరభద్రం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ప్రతిఏటా అయ్యప్ప స్వాముల సంఖ్య ఘణనీయంగా పెరగడంతో ధక్షిణ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో శబరిమలైలో కొలువైన అయ్యప్ప స్వామి దర్శణానికి భారతదేశంలోని పలు రాష్ట్రాల నుంచి డిసెంబర్ మాసం ఆరంభం నుంచి లక్షలాది మంది అయ్యప్ప భక్తులు భారీగా తరలిరావడంతో అయ్యప్ప స్వామి ఆలయ పరిసరాల్లో భక్తులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని ఈ మధ్యకాలంలో ప్రసార మాధ్యమాల్లో వినిపిస్తుంది. డిసెంబర్ 2వ తేది నుంచి నిత్యం దక్షిణ భారతదేశంలోని కర్ణాటర, తమిళనాడు, కేరళ, ఉభయ తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి నిత్యం లక్షమందికి పైగా భక్తులు తరలిరావడంతో అయ్యప్ప స్వామి దర్శణానికి నిత్యం 15 గంటల నుంచి 18 గంటలకు పైననే సమయం పడుతుండడంతో స్వామి దర్శణం కోసం క్యూలైన్‌లో ఉన్న అయ్యప్ప స్వాములకు తాగునీరు తదితర కనీస సౌకర్యాల కోసం నానా అవస్థలు ఎదుర్కుంటున్నారు. ఇరుముడితో వెళ్లే అయ్యప్ప భక్తులు 18 మెట్ల దారి ప్రయాణంలో వెళ్లే భక్తులు ఈ రద్దీ కారణంగా క్యూలైన్‌లో కనీసం అటు, ఇటు కదలలేని పరిస్థితిలో దర్శణం చేసుకునే పరిస్థితి ఏర్పడిందని తెలంగాణలోని హైదారాబాద్, రంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి వెళ్లి వచ్చిన అయ్యప్ప స్వాములు విచారం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు సకాలో మంచినీరు, ఇతరాత్ర సమస్యలు వచ్చే భక్తులకు అక్కడ దేవస్థానం కమిటి నిర్వాహకులు సకాలంలో స్పందించడం లేదని షాద్‌నగర్ నివాసి అయ్యప్ప మాల ధారణ వేసుకున్న గొల్ల రామరాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనేక మంది అయ్యప్ప భక్తులు మంచినీరు అందక స్నృహతప్పి లో బీపీ,ఐబీపితో కిందపడిపోయిన దృశ్యాలు తమను బాధకలిగించాయన్నారు. మరోవారం రోజుల్లో భక్తుల సంఖ్య మరింత పెరిగే ఆవకాశమున్నందున భక్తులు ఆయా వ్యాదులకు సంబంధించిన మందులతో పాటు మరింత అప్రమత్తంగా ప్రయాణం చేయడంతో పాటు అక్కడ అయ్యప్పస్వామి అలయంలో కూడా తగిన సూచలను, జాత్రలు పాటిస్తే బాగుంటుందని తెలిపారు. బీపి,షుగర్, ఇతరాత్ర రుగ్మతలున్న ఆయ్యప్ప మాలధారల్లో ఉన్న భక్తులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయనతో పాటు ప్రయాణించిన అయ్యప్ప భక్తులు కోరారు.

శబరిమల క్షేత్రంలో గాయపడిన స్వాములు

బంగారం, నగదు ఎత్తుకెళ్లడానికి యత్నించిన నిందితుడు రిమాండ్

ఫుట్‌కేసర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త: బ్యాంకు నుంచి బంగారు నగలు, నగదు తీసుకొని నడుచుకు ంటున్న వెళ్తున్న మహిళ వద్ద నుంచి సొత్తు దోపిడి చేసేందుకు యత్నించిన నిందితున్ని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఫుట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. మౌలాలి హౌసింగ్‌బోర్డు ఇంద్రనగర్‌కు చెందిన ఆవుల విజయలక్ష్మి గురువారం ఫుట్‌కేసర్ ఎదులాబాద్ రోడ్డులోని సౌత్‌ఇండియన్‌బ్యాంక్‌లో తాకట్టు పెట్టిన నగలు వీడిపించుకొని ఒక కవరులో రెండు తులాల బంగారు అభరణాలు, రూ.10 నగదు పెట్టుకొని నడుచుకుంటూ వెళ్తుండగా ఓఅగంతకుడు వచ్చి ఆమె చేతిలోని కవర్ లాక్కొని పారిపోతుండగా ఆమె అరుపులు వేయడంతో స్థానికులు గమనించి దొంగను వెంబడించి పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని అతని వద్ద చోరీ సొత్తు స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి అరెస్ట్ చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి నిందితుడు హరేంద్రసింగ్ (23)ను శుక్రవారం కోర్టుకు రిమాండ్ చేశారు. నిందితుడు మధ్యప్రదేశ్ రాష్ట్రం బింద్ జిల్లా గ్రామ్ నొనెరకు చెందిన వాడు కాగా బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి క్యాంటీన్‌లో పనిచేస్తున్నాడని సిఐ పేర్కొన్నారు.

ఫలించిన ఉద్యమాలు

- ఫార్మాసిటి ఎత్తి వేస్తున్నట్లు ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఫార్మా బాధిత గ్రామాల్లో సంబురాలు
- సిఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం
- ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త: గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ తీసుకవచ్చిన ఫార్మా సిటిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎత్తి వేసారు. భాదితులు కొన్ని ఎండ్ల నుంచి ఫార్మసిటీ తమకు వద్దని చేసిన ఉధ్యమాలు ఫలించాయి. ఫార్మాసిటికి వ్యతిరేకంగా బాధిత రైతులు, తమకు అండగా ఉన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు చేసిన ఉధ్యమంలో పోలీసుల లారి దెబ్బలు, కొందరిపై పదుల సంఖ్యలో కేసులు సైతం నమోదయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మాసిటీని రద్దు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీనిచ్చారు. అదేవిదంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడ పొందు పరిచారు. అదేవిదంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది రోజుల్లో ఫార్మాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసిటీ ఎత్తి వేస్తున్నట్లు నిర్ణయం తీసుకోవడం పట్ల బాధిత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫార్మ బాధిత గ్రామాల్లో సంబురాలు

ఇబ్రహీంపట్నం నియోజవర్గంలోని యాచారం మండలంతోపాటు, కల్వకూర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండలం, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూర్ మండలాల్లోని పలు గ్రామల్లో ఈ ఫార్మసిటి భూములు విస్తరించి ఉన్నాయి. దీనిని ఏర్పాటు చేయడానికి 19వేల ఎకరాలకు పైగా గత ప్రభుత్వం సేకరించింది. ఫార్మసిటీ తమకు వద్దని రైతులు చేసిన ఉధ్యమాలు ఎట్టకేలకు ఫలించాయి. దీంతో

ఫార్మాసిటీ కోసం సిద్ధమైన విద్యుత్ ఉపకేంద్రం

ఫార్మాసిటీ కోసం రైతులనుంచి లాక్కున్న భూములు

ఫార్మను రద్దుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా రైతులు ఆనందంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్ర పటానికి పాలాభిశేకం చేసారు. దీంతో బాధిత గ్రామా ల్లో పండగ వాతావరణం నెలకొంది.

పుంజుకొనున్న రియల్ రంగం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసిటిని ఎత్తి వేసి ఆ స్థానంలో మెగాటౌన్ షిప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంతో రియల్ వ్యాపా రుల్లో అనందం నెలకొంది. ఫార్మసిటి ఏర్పాటు చేయడానికి 19వేల ఎకారాలకు పైగా సేకరించారు. అందులో కొంత అడవులు, పార్కులు, మెగాటౌన్ షిప్‌ల వంటివి అభివృద్ది చేయనున్నారు. సిఎం ప్రకటనతో రియల్ వ్యాపారులంత ఈ ప్రాతం వైపే చూస్తున్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతం బంగారుల తునకలా మారుతుందని పలువురు రియల్ వ్యాపారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఫార్మసిటీ రద్దు హర్షణీయం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఫార్మసిటీని రద్దు చేయాలని రైతులు చేసి పోరాటానికి గొప్ప ఫలితం దక్కిందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ముందుగా ఫార్మసిటీని రద్దుచేస్తామని చెప్పిన హామీని నెరవేర్చామని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఫార్మ పేరుతో భూదందాలకు పాల్పడిందని విమర్శించారు. ఫార్మసిటీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఫార్మసిటీకి వ్యతిరేఖంగా చేసిన ఉధ్యమంలో గత ప్రభుత్వం రైతులపై నమోదు చేసిన కేసులను కూడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎత్తివేసేలా కృషి చేస్తామన్నారు.

వంద కిలోల గంజాయి పట్టివేత

ఇద్దరు అరెస్టు, పరారీలో నలుగురు.. కారు స్వాధీనం

మొయినాబాద్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు నార్కోటిక్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. మిగతా నలుగురు పరారీలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని సురంగల్ రెవెన్యూని ఏఎంఆర్ వెంచర్‌లో శుక్రవారం ఉదయం దాదాపు 5 గంటల సమయానికి పక్కా విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు రాజేంద్రనగరన డిసిపి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే మొయినాబాద్ మండల పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఉదయం రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ డిసిపి రష్మీ పెరుమాళ్, చేవెళ్ల ఏసిపి ప్రశాంత్‌రెడ్డి, మొయినాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంగాతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ఏఎంఆర్ వెంచర్ వద్ద ఇద్దరు అనుమానస్పద వ్యక్తులు పోలీసులను చూడగానే భయపడి పారిపోయారు. వెంటనే వారిని వెంబడించి పట్టుకున్నారు. అందులో ఒకరు బావర్దాన్ నితీన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న స్కూటీ, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని విచారించగా ఏపి రాష్ట్రం నుంచి నగరంలోని ధూల్‌పేట్‌కు గంజాయిని తరలిస్తున్నామని తెలిపారు. మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని మనోజ్ అనే వ్యక్తి వద్ద ఈ నెల 13న రెండు కేజీల చొప్పున 50 ప్యాకెట్లు సుమారు 100 కిలోల గంజాయిని వైట్ షిఫ్ట్ కారులో (

ఆరోగ్యశాఖమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి

గోషామహల్, డిసెంబర్ 15ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగా పదవి భాద్యతలు చేపట్టిన దామోదర్ రాజా నర్సింహ్మను గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి మర్యాద పూర్వకంగా కలిసి బొకె అందచేశారు.

ఫుట్‌బాల్ గ్రౌండ్ పోరులకు అందుబాటులోకి తెస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఓల్డ్ అల్వాల్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి చెందిన గ్రౌండ్ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంపై లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ నేతృత్వంలో పలువురు ఎమ్మెల్యేను కలవడం జరిగింది. గ్రౌండ్ విషయమై ఎమ్మెల్యే జోనల్ కమీషనర్‌తో చర్చించారు. తక్షణం గ్రౌండ్‌ను పౌరులు అవసరాలకు అనుగుణంగా స్వాధీన పరుచుకోవాలని కోరారు. ప్రభుత్వానికి చెందిన గ్రౌండ్‌లోకి ప్రజలను రానీయకుండా ప్రైవేటు వ్యక్తులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో జరిగిన పరిణామాలకు సంబంధించి నివేదిక ఇవ్వాలని ఆయన కోరారు. ఫుట్‌బాల్ గ్రౌండ్ సమస్యకు సంబంధించి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకుంటే స్థానికులుతో కలిసి ఆందోళనకు దిగుతామని శ్రీనివాస్ వర్మ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రవీందర్, రాములు, నవీన్, నరసింహ, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

రెజిమెంటల్ బజార్‌లో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నేత శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్‌లో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరవర్ధన్ గౌడ్, మహిళా నాయకురాళ్లు మహాలక్ష్మీ, మాలతి పాల్గొన్నారు.

జహింగీర్ పీర్ల దర్గాను దర్శించుకున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: కులమతాలకు అతీతంగా జహింగీర్ పీర్ల పీర్ల దర్గాను దర్శించుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్ తెలిపారు. శుక్రవారం జహింగీర్ పీర్ల దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దర్గాను దర్శించుకోవడం అణవాయితీగా జరుగుతుందన్నారు. మంచి జరుగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి విఐర్ ఆసుపత్రి ఎండి నంద కిషోర్, నాయకులు విశ్వనాథ్, ప్రభాకర్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : న్యూ గ్రేస్ మినిస్ట్రీస్‌వారు నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్, వర్తమానికులు డాక్టర్ ప్రసాద్ పాల్ విచ్చేశారు. పాస్టర్ డేనియల్, బాబురావు, అశోక్, మార్తాదాస్, చర్చి యూత్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసెఫ్ నాగేశ్వరరావు, నాయకులు ఎన్.విజయ కుమార్, విజయసింహా రెడ్డి, ఫయాజ్ ఖాన్, ఏడి మధు, రాకేస్ క్రిస్టఫర్, ఫ్రాంక్లిన్, రహమత్, వసంతరావు, బైర్ రమేష్, బాబా నాయక్ దేవమణి, రజియా, ప్రశాంత్, సరళ, సూర్యకళ, సంతోషి, శశిరేఖ, ఆరుద్ర, స్వాతి, కుమారి, పద్మ, మన్సూర్ మురళి రమేష్ నాయక్, గౌస్ భాయ్, శివకుమార్ గుప్తా, బంజారా నగర్ యాదయ్య, రజ్వీ, పాస్టర్ శిరోమణి బ్రదర్ ఆనంద్, ఇర్ఫాన్ అబ్బు, యాదన్న, ముక్రం, ఖలీల్, రజాక్ అనేక మంది దైవజనుల సంఘస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో సర్దార్ పటేల్ చేసిన కృషి అపూర్వమని అన్నారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే కాకుండా ప్రస్తుత రోజుల్లో కూడా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలకై కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజెపిఎం స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, శంకర్‌రెడ్డి, వినయ్, ఫణీంద్ర, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనాయక్ మృతికి కారణమైన

ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లాలో ఒక గిరిజనన వ్యక్తి లాకప్‌డెత్‌కు కారణమైన ఎస్ఐని తక్షణమే విధుల నుంచి తొలగించి, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డిబిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఇటికాల గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో ఈ లాకప్ డెత్‌పైన ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయితీలోని పాలెం తండాకు చెందిన సూర్యనాయక్ అనే గిరిజనుడిని ఒక సివిల్ కేసు వివాదంలో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించిన ఎస్ఐ సతీష్‌రెడ్డి అధికారం, అహంకారంతో విచక్షణారహితంగా కోట్టడంతో అతను స్పృహ కోల్పోయారని ఆరోపించారు. దీంతో గిరిజనుడిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సూర్యనాయక్ మృతి చెందారని వైద్యులు తెలిపారని ఆయన చెప్పారు. గిరిజనుడు మృతి చెందడానికి ఎస్ఐ కారణమని తక్షణమే అతన్ని సర్వీస్ నుంచి తొలగించి, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత, గిరిజనులు కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గణేష్ హెచ్చరించారు.

విద్యార్థులు అన్ని విషయాలపై అవగాహన కలిగి ప్రపంచస్థాయికి ఎదగాలి

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి సూచన

సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త: విద్యార్థులు అన్ని విషయాలపైన అవగాహన కలిగియుండి ప్రపంచస్థాయికి ఎదగాలని, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి భారత భావి పౌరులని విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డిబిఎస్ఎఫ్) రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్‌గా సి.హెచ్.శివసాయితేజను నియమించి, నియామకపత్రాన్ని అందజేసిన సందర్భంగా వడ్లమూరి మాట్లాడారు. పోటి ప్రపంచంలో విజ్ఞానంతో కూడిన చైతన్యంను కలిగియుండాలని, విద్యార్థి, యువజనులు రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ విద్యార్థి, యువజన నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లనే బిఆర్ఎస్ సర్కార్‌ను ప్రజలు కూల్చడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాలకులు రాజ్యాంగం కల్పించిన హక్కు లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, రాంచందర్, కరుణాకర్, నిహార్, విజయ్ పాల్గొన్నారు.

ఒయులో ఇండియా స్టార్టప్ ఫెస్ట్

ఇండియా స్టార్టప్ ఫెస్ట్ వాల్ పోస్టర్‌ను ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్టార్ ప్రొ.లక్ష్మినారాయణ

తార్నాక, డిసెంబర్ 15 ప్రభాతవార్త: విద్యార్థులను స్టార్టప్‌లు ప్రారంభించే వారిగా తీర్చిదిద్దేందుకు రానున్న ఫిబ్రవరిలో ఉస్మానియా యూనివర్సిటీలో ఇండియా స్టార్టప్ ఫెస్ట్ 24ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంభందించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్టార్ ప్రొ.లక్ష్మినారాయణ ఇతర ప్రొఫెసర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించి, సరైన వాతావరణం నెలకోల్పేందుకు ఇండియా స్టార్టప్ ఫౌండేషన్ (ఐఎస్ఎఫ్) ఉస్మానియా ఫౌండేషన్(ఎఫ్) చేతులు కలుస్తాయని చెప్పారు. ఒ.యూలో నిర్వహించనున్న ఈ ఫెస్ట్‌లో ప్రముఖ వక్తలు, పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు ఒకే వేదికపైకి వస్తారని వెల్లడించారు. ఓఫెఫ్, ఐఎస్ఎఫ్ మధ్య సంబందాల ద్వార విద్యార్థులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ వ్యస్థాపకులు డా. జేహెచ్ చౌదరి, ఓఫ్ డైరెక్టర్ డా.విజయ్ దేవరకొండ, టిఐఈ గ్రాడ్ చైర్మన్ భానుప్రకాష్ తధితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌ను పరామర్శించిన ఉద్యమ నేత

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమం త్రి కుల్వ కుంట్ల చంద్రశేఖర రావును గోషామహల్ నియోజకవర్గం బిఆర్ ఎస్ నాయకులు, ఉద్యమనేత ఆర్వీ మహేందర్ కుమార్ యశోధ ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు.కెసిఆర్ తొందరంగా కొలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని భగవంతునికి కోరుకున్నట్లు చెప్పారు.

22నుంచి 24వరకు 'హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్'

హైదరాబాద్, డిసెంబరు 15,ప్రభాతవార్త: డిసెంబరు 22నుంచి 24వరకు హైటెక్స్‌లో మూడురోజులపాటు "హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ "ను నిర్వహించన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు గురువారం హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెడ్ శ్రీకాంత్ టిజి కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, జీవనశైలి, పోషకాహారం, అభిరుచులు అనే నాలుగు కీలకరంగాలపై దృష్టిపెట్టడం కోసం ఈఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. 100కు పైగా స్టాళ్లలో చిన్నారులకు ఉపయోగపడే అనేక ఉత్పత్తులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈఎగ్జిబిషన్‌లో పిల్లలను ఆకట్టుకునే గేమ్స్‌లు, ఇంటరాక్టింగ్ వర్క్‌షాప్‌లు, ఉత్సాహభరితమైన కళలు, క్రాఫ్ట్, ఉల్లాసమైన రోల్‌ప్లేలు, సరదా రైడ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ఖగోళ త్రీడీ థియేటర్, డైనోసర్ మూవి, బిన్లగ్‌శాంటా, కాన్వాస్ పెయింటింగ్ ఫ్లూయిడ్ ఆర్ట్, డాట్ మండల వర్క్‌షాప్‌లు, స్పిన్‌ఆర్ట్ పెయింటింగ్ వంటివి చిన్నారులకు సిద్దంగా

కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీకాంత్‌టిజి తదితరులు

ఉంచుతున్నామన్నారు. కావున విద్యార్థులు, తలిదండ్రులు అధికసంఖ్యలో హాజరై విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మనస్వి ని బండి, స్మిత చౌదరి కంకణాల, డాక్టర్ గద్దె జీవని, అఖిల భూపతిరాజు, డాక్టర్ నరేంద్రరామ్, అరుణ్‌కుమార్, మాన్య మధుసూధన్, ప్రగ్యా నయాన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ తదితరులు

మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని అంశాలను పరిష్కరిస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో చేతివృత్తిదారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృష్ణస్వామిగౌడ్ తదితరులు మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వానికి సహకరిస్తే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రిని ఎం.వి.రమణ కోరారు. మంత్రిని కలిసిన వారిలో క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాళ్ళబండి కుమారస్వామి, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇ.సాయిలు, రజకవృత్తిదారుల సంఘం హైదరాబాద్ కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ బస్తీవాసుల ఇళ్లను కూల్చకుండా చూస్తా

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానందనగర్ బస్తీవాసుల ఇళ్లను కూల్చకుండా చూడాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు శుక్రవారం బస్తీవాసులు వినతిపత్రాన్ని అందించారు. బస్తీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లమ్, ఎం.బి.కృష్ణ మాట్లాడారు. 70 సంవత్సరాల కుపైగా బస్తీలో 23 దళిత కుటుంబాలు కూలి పనిచేసుకుంటూ జీవిస్తున్నారని, విద్యుత్తు, వాటర్ బిల్లులు కూడా చెల్లిస్తున్నామని, కానీ 2022 సంవత్సరంలో నిర్మించిన శతాబ్ది అపార్ట్‌మెంట్, ఇతర కాలసీ ఏర్పాటు అనంతరం ఇళ్ళను నిర్మించుకున్న యజమానులు కేసు వేశారని, కాగా గత వారం రోజుల నుంచి జిఎంహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు ఇళ్ళను కూల్చివేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇళ్ళను కూల్చివేస్తే పేదలమైన తమకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళు, ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ సానుకూలంగా స్పందించారని, ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి బస్తీవాసులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.జాన్, కె.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు

చిక్కపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫరెంట్లీ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎంబిఐడి ఇఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం పదవీబాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఫెడరేషన్ ప్రతి నిధులు కలిసి ఘనంగా సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో సంస్థ కార్యదర్శి పి.రాజశేఖర్, ఉపాధ్యక్షుడు ఆర్.స్వామినాయక్, మహేష్, వినోద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసి కౌన్సిల్ ఎన్నికల్లో భారీగా అవకతవకలు

ఫార్మ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి

ఒ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ముందు మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి

తార్నాక, డిసెంబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఫార్మసి కౌన్సిల్ ఎన్నికల్లో భారీ అవకతవకలు జరిగాయని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆకుల సంజయ్ రెడ్డి సొసైటీ సభ్యులతో కలిసి ఒ.యూ ఆర్ట్స్‌కాలేజ్ వద్ద శుక్రవారం మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైన ఆయుష్ డైరెక్టర్ హరిచందనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిసిఐ సర్టిఫికెట్ ఫోస్టు ద్వార చేరుతుంది కాని పోస్టల్ బ్యాలెట్ మాత్రమం చేరదా అని ప్రశ్నించారు. 20వేల పోస్టల్ బ్యాలెట్‌లో 6500 రిజెక్ట్ చేయడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. ఆయుష్ విభాగం, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవకతవకలకు పాల్పడుతూ పూర్తిగా విఫలమైన రిటర్నింగ్ అధికారి, ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందన, కార్యాలయ సిబ్బంది అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని సంజయ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎ రాష్ట్ర అధ్యక్షుడు కొలిపాక బాల రాజు, తేజావత్ శివకుమార్, మాడెం ప్రభాకర్, కన్నె బోయిన శ్రీనివాస్, కుంభం పాటి శ్రీకాంత్, ఎం.సతీష్‌కుమార్ తధితరులు పాల్గొన్నారు.

అత్యవసర చికిత్స కోసం రూ.లక్ష ఎల్ఓసి అందించిన మేయర్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌కు చెందిన లాలయ్యకు రూ.లక్ష ఎల్‌ఓసిని అందజేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షుడు సురేష్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఆసుపత్రిలో అత్యవసర చికిత్స చేయించుకునేందుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ రూ.లక్ష ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ ఎల్‌ఓసిని శుక్రవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లు హిమాయత్ సాగర్‌కు చెందిన లాలయ్య భారయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాలయ్య మోకాలి నొప్పితో ఆసుపత్రిలో చేరారని, డబ్బులు పెద్ద మొత్తంలో కావాలని వైద్యులు సూచించడంతో మమ్ములను సంప్రదించారని, మేము ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రూ.లక్ష ఎల్‌ఓసిని మంజూరు చేయించారన్నారు. పేదల సమస్యల పట్ల ఇంత వేగంగా స్పందించే గుణం ఉండడం వల్లనే వరుసగా ఆయనను ఇక్కడి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారన్నారు. ఈ ఎల్ఓ సిని అందుకున్న బాధితులు మాకు ఇంత పెద్ద మొత్తంలో సహాయం చేసినం దుకు జీవితాంతం ఋణపడి ఉంటామని పేర్కొన్నారు. బాధితులకు ఆదుకో వడంలోనే అసలైన ప్రజా సేవ దాగుందని మహేందర్‌గౌడ్, సురేష్‌గౌడ్‌లు తెలిపారు.

కన్నుల పండువగా కెడల్‌ఫెస్ట్ గిరిజనోత్సవం

నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త : జానపద గిరిజన సంస్కృతి, సంప్రాయాలను పరిరక్షించేందుకు చర్యలు, ప్రదర్శనలు, పరిశోధనలు జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అన్నారు. ఆదివాసీ, దళిత్ ఆర్ట్స్ అండ్ లిటరేచర్ ఉత్సవాలను కెడల్‌ఫెస్ట్ పేరిట శుక్రవారం ఉదయం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని సమావేశమందిరంలో, ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను లాంఛనంగా ప్రారంభించి ఆదివాసీ వస్తు సంస్కృతి అంతరించిపోతున్న తరుణంలో జానపద గిరిజన పరిశోఖులు ఆచార్య జయధీర్ తిరుమల్‌రావు ఆధ్యకళ పేరిట వస్తుప్రదర్శనశాలలను నిర్వహించడం అభినందనీయమని ఆయన్ను అభినందించారు. ఈ సందర్భంగా జయధీర్ మాట్లాడుతూ భారతీయ జానపద గిరిజన ఆదివాసీల సంస్కృతిపై మక్కువతో ఫ్రాన్స్, జర్మనీ దేశాల నుండి వైవిధ్యభరితంగా జరిగే రెండురోజుల కెడల్‌ఫెస్ట్‌లో పాల్గొంటున్న అక్కడి ఆచార్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్మనీలోని నట్టింగంట్రెంట్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నికోల్ ధిమోరో మాట్లాడుతూ ప్రపంచ సంస్కృతి, నాగరికత గ్రామీణమూలాల నుండి వచ్చినదేనని, భవిష్యత్‌తరం దానిపైనే ఆధారపడా ఉందన్నారు. ఫ్రాన్స్‌లోని పాల్‌వెలిరోమాంటో పిల్లర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జోదిత్‌బరాఖ్ ఆదివాసీ సంస్కృతి ప్రాచీన నాగరికతకు చిహ్నాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, ఆచార్య గిరిజ, ఆచార్య విజయ్‌కుమార్‌లతోపాటు జానపద గిరిజన ఆదివాసీ కళాకారులు పాల్గొన్నారు. రెండురోజుల ఆధ్యకళ ఆర్ట్ ప్రదర్శన రేపు 10నుండి రాత్రి 7గంటల వరకు ఔత్సాహికుల కోసం తెరచివుంటుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం వివిధ అంశాలపై సదస్సులు జరిగాయి.

నేడు సాలార్‌జంగ్ మ్యూజియం 73వ వ్యవస్థాపక దినోత్సవం

సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫోటో ప్రదర్శన

పాల రాతి రెబెక్కా విగ్రహం, డబుల్ స్టాచ్యు విగ్రహం

చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త : సాలార్‌జంగ్ మ్యూజియం ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండాలకు నిలయంగా ఎంతగానో ప్రసిద్ధి చెందింది.పర్యాటకులకు సాలార్‌జంగ్ మ్యూజియంలో కళాఖండాలను తిలకించటానికి రెండు కళ్లు చాలవు.నిత్యం వేలాది మంది పర్యాటకులతో సాలార్‌జంగ్ మ్యూజియం కళకళలాడుతుంది. మొదటి,రెండవ సాలార్‌జం గ్‌లతో పాటు మూడవ సాలార్‌జంగ్ నవాబ్ మీర్ యూసుఫ్ అలీఖాన్ బహదూర్‌లు కలిసి మన దేశంతో పాటు ప్రపంచంలోని పలు దేశాలు నుంచి అరుదైన ఎంతో అద్భుతమైన దాదాపు 48 వేల కళాఖండాలను సేకరించారు.హైదరాబాద్ పాతబస్తీ మదీనా సమీపంలోని దివాన్‌దేవిడిలో ఏర్పాటు చేసిన మ్యూజియంలోని గ్యాలరీలో ముగ్గురు సాలార్‌జంగ్‌లు సేకరించిన కళాఖండాలను ఏర్పాటు చేశారు.అప్పటి భారత దేశ ప్రధమ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1951వ సంవత్సరం డిసెంబరు నెల 16వ తేదీన దివాన్‌దేవిడిలో సాలార్‌జంగ్ మ్యూజియంను ప్రారంభించారు.కాగా నయాపూల్ మూసీనది ఒడ్డున నిర్మించిన సాలార్‌జంగ్ మ్యూజియం నూతన భవనంలోకి 1968లో దివాన్‌దేవిడి నుంచి అక్కడకు మ్యూజియంను తరలించారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని గ్యాలరీలలో సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఇటలీ శిల్ప కళానైపుణ్యంతో రూపొందించిన రెబెక్కా పాలరాతి ముసుగు సుందరి విగ్రహం, ప్రతీ గంటకు గంటలు కొట్టె మ్యూజికల్ గడియారం,డబుల్ స్టాచ్యు విగ్రహాలను తిలకించే సందర్శకులు ఎంతో అనుభూతికి లోనవుతుంటారు.ఆధునిక కళ,పెయింట్ వస్త్రాలు, క్యాంచ

పూడూరు మండలం సోమన్‌గుర్తి గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

పూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కల్గి ఉండాలని న్యాయవాదులు నర్సింహ్మారావు, గౌస్‌పాషా, వేణుగోపాల్, నసీర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తిలో మండల న్యాసేవాధికార సంస్థ పరిగి అధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ సంధ్య భాస్కర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి యాదయ్య, నాయకులు వివేకానందరావు, వెంకటయ్య, సత్యనారాయణ, సాయన్న, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

రేపు బిజెపి నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

పూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ఈ నెల 17వతేదీ ఆదివారం భారతీయ జనతాపార్టీ పరిగి నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పరిగి ఇంచార్జీ మారుతీకిరణ్ బూనేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం మొదటిసారిగా నిర్వహించే ఈ సమావేశం ఉదయం 11గంటలకు పరిగిలోని తన నివాసంలో ప్రారంభమవుతుందని వివరించారు.ఇట్టి సమీక్షా సమావేశానికి పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలోని బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల,బూత్‌స్థాయి కార్యకర్తలతోపాటు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై జయ ప్రదం చేయాలని ఆయన కోరారు.

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో జరిగిన సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ఉపాధ్యక్షుడు వేణుమాధవ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త: ఈ నెల 23 వ తేదిన జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణుమాధవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో శుక్రవారం సింగరేణి వెల్ఫేర్ అసోసియేషన్ జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ డిసెంబర్ 23 వ తేది నాటికి సింగరేణి సంస్థ ఆవిర్భావించి 134 సంవత్సరాలు అవుతుందని అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగోల్‌లో ఉదయం పది గంటల నుండి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రిటైర్డు కార్మికులతో పాటు సింగరేణి సంస్థ ఉద్యోగులు సైతం హాజరుకావాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో కె. బీరయ్య, బంగారి రాజయ్య, సుద్దాల లక్ష్మినారాయణ, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, చుక్కల నర్సయ్య, బి. మల్లయ్య, బాల్‌రెడ్డి, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను సవరణ చేయాలి

బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్

డిప్యూటి తహసీల్దారుకు మెమోరాండమ్ సమర్పిస్తున్న బిజేపి నాయకులు

కుల్కచర్ల;డిసెంబర్15;ప్రభాతవార్త;తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితాను సవరణ చేయాలని బిజేపి మండల శాఖ తరుపున అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ రమేష్‌కు మెమోరాండమ్ సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఆయన కోరారు.ఒక వార్డులో ఉన్న వ్యక్తి మరొక వార్డులో మరికొందరివి రెండు వార్డుల్లోనూ ఉన్న కారణంగా పోటీలో ఉండే అభ్యర్థులు గందరగోళానికి గురి అయ్యే అవకాశం ఉందని వాటిని సరి చేసి ఎవరి వార్డులో వారు ఓటు వేసే విధంగా సరిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్, మండల ట్రెజరర్ కొండ అంజి,కిసాన్ మోర్చా నాయకుడు నీరటి కర్ణయ్య,వార్డు మెంబర్ కాటన్‌పల్లి మహిపాల్, బూత్ కమిటి అధ్యక్షుడు పీరంపల్లి మల్లేష్,సీనియర్ నాయకులు జోగు రాంచంద్రయ్య,బూరకొండ సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఎల్‌ఎన్ ఆధారంగా విద్యాబోధన చేయాలి

ఎంఇఒ అబీబ్ ఆహ్మద్

ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఇఒ ఆబీబ్ ఆహ్మద్

కుల్కచర్ల;డిసెంబర్15;ప్రభాతవార్త; పాటశాలల్లో ఎఫ్‌ఎల్‌ఎన్ ఆదారంగా విద్యాబోదన చేయాలని ఉమ్మడి కుల్కచర్ల మండలాల ఎంఇఒ అబీబ్ ఆహ్మద్ తెలిపారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల గ్రామంలోని పాఠశాలలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో ప్రతి ఉపాధ్యాయుడు తొలిమెట్టుకు అణుగుణంగా విద్యాబోదన చేయాలని అన్నారు.ఎఫ్‌ఎల్‌ఎన్ తనిఖీలలో బాగంగా తరగతి గదిలో భోదనను పరిశీలించి వాటిని సంబందిత యాప్‌లో పొందుపరచామని తెలిపారు.అనంతరం ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి తగు సలహాలు సూచనలు అందించారు.

ఎన్ఎన్ఆర్ కళాశాల విద్యార్థినికి జెఎన్‌టియు బంగారు పతకం

ఘట్‌కేసర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాల విద్యార్థినికి జెఎన్‌టియుహెచ్ బంగారు పతకం లభించింది. కళాశాలలో భిఫార్మసీ చదివిన గుత్తికొండ స్నేహ 8.78 సిజిపిఏ జెఎన్‌టియుహెచ్‌లో అత్యధిక శాతాన్ని సాధించి 3 బంగారు పతకాలను కైవసం చేసుకున్నట్లుగా కళాశాల డైరక్టర్ డాక్టర్ సివి.క్రిష్ణారెడ్డి తెలిపారు. 1).బెస్ట్ ఔట్ గోయింగ్ స్టూడెంట్ ఆఫ్ బి-ఫార్మసీ, 2).షాదన్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్ టు బి అవార్డెడ్ ఫర్ సెక్యూరింగ్ 1 ర్యాంకు ఇన్ భి-ఫార్మసీ, 3).డాక్టర్ ఆంధ్ర నాయుడు ఎండోమెంట్ గోల్డ్ మెడల్ ఫర్ బి-ఫార్మసీ బెస్ట్ ఔట్‌గోయింగ్ స్టూడెంట్ విభాగాలలో స్నేహ ఉత్తమ ప్రతిభ కనబరచి జెఎన్‌టియూలో మొదటి స్థానం పొంది 3 బంగారు పతకాలను సంపాధించింది. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ నల్ల నర్సింహ్మారెడ్డి, వైఎస్ చైర్మన్ నల్ల ప్రశాంత్‌రెడ్డి, ఫార్మసీ డీన్ డాక్టర్ క్రిష్ణమోహన్‌లు ఆమెను అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఫార్మాభూములను రైతులకు తిరిగి ఇవ్వాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు

కందుకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఫార్మాసిటి భూములను రైతులకు వెంటనే అప్పగించాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు యం జయేందర్ లు డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజదానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందని గుర్తించిన మాజీ సిఎం కేసిఆర్ అ ప్రాంతం అభివృద్ధికి యువతకు ఉపాది అవకాశాలు కల్పించడానికి అంతర్ జాతీయ ప్రమానాలతో కూడిన కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. భూనిర్వాసితులను కంటికి రెప్పలా కాపాడే కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందని వారికి అదనపు ప్రయోజనాలు కల్పిస్తు వారికుటుంబంలో చదువుకున్న యువతకు తగిన శిక్షనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటి ఏర్పాటుకోసం ప్రజలవద్దనుండి సేకరించిన భూములను తిరిగి రైతులకే ఇస్తానమని హమీ ఇచ్చారన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఫార్మాసిటిని ఈ ప్రాంతంనుండి మార్చాలని ప్రతిపాదించిందని దానిస్తానంలో మెగా టౌన్‌షిప్ ఏర్పాటు చేయాలని సంకల్పించిందన్నారు. ఈ సమయంలో ఫార్మాను మార్చితె కాంగ్రేస్ పార్టీ ఎన్నకల సమయంలో ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని చెప్పిన వారు మాటప్రకారం ఫార్మా భూములను తిరిగి రైతులకే అప్పగించాలని డిమాండ్ చేశారు. మెగాటౌన్ షిప్ పేరుతో కాంగ్రేస్ ప్రభుత్వం ఫార్మాభూములతో రియల్ వ్యాపారం చేయాలని చూస్తుందని నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు లేకుండా చేస్తుందని ఇన్నాల్లుగా ఆశతో ఎదురుచూస్తున్న యువత నిరాశచెందుతున్నారన్నారు. ఇప్పటికైన కాంగ్రేస్ ప్రభుత్వం ఫార్మాసిటీలో భూములు కోల్పొయిన వారికి ఉపాది అవకాశాలు చూపాలని భూములను తిరిగి రైతులకే అప్పగించాలన్నారు. ప్రజలకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందని వారికి న్యాయం జరిగేవరకు పోరాడుతుందన్నారు. కాంగ్రేస్‌పార్టీ వారు సంబురాలు కాకుండా ప్రజలకు న్యాయం చేసేవిదంగా మాడాలని వారు కోరారు. మాజీ సర్పంచ్ జంగయ్య, మండల బిఆర్ఎస్ యువనజ విగానం నాయకులు బి దీక్షిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సూచనతో.. విద్యుత్ అధికారుల పరుగో..పరుగు

విద్యుత్ సమస్యలను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 15,(ప్రభాతవార్త): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని సర్పంచి సర్వసభ్య సమావేశంలో నిలదీస్తే షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలన్నింటిని పరిష్కరించండి అంటూ ఆదేశించాడు.. దీంతో ఐదేళ్లుగా గ్రామాన్ని పట్టించుకోని విద్యుత్ అధికారులు ఉరుకులు పరుగులు పెట్టి ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుపాలని, వెంటనే పరిష్కరిస్తామని హామి ఇవ్వడం చూస్తుంటే.. వడ్డించే వాడు మనవాడు అయితే ఏ బంతిలో కూర్చున్న మంచి భోజనమే అన్న సామెత గుర్తుకు వస్తుందని గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. వాస్తవానికి గాలిగూడెం సర్పంచి యాదయ్య గత ఐదేళ్లుగా జరిగిన ప్రతి సర్వసభ్య సమావేశంలో విద్యుత్ అధికారుల్లారా మా గ్రామానికి ఎప్పుడు వస్తారు..?, ఎప్పుడు పరిష్కరిస్తారు..? అన్న ప్రశ్నలే తప్ప అధికారులు పట్టించుకోలేదు. ఈ సరిస్థితిని అంతా రెండు రోజుల క్రితం జరిగిన సమావేశంలో అదే సర్పంచి యాదయ్య సమస్యపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వివరించగా ఎందుకు నిర్లక్ష్యం వహించారు..? ప్రజాస్వామ్యప్రభుత్వంలో జవాబుధారి తనంగా ఎందుకు వ్యవహరించలేదంటూ చురకలు పెట్టాడు. దీంతో అధికారుతు తేరుకొని శుక్రవారం గాలిగూడెంను సందర్శించి అవసర మైన విద్యుత్ సమస్య పరిష్కార మార్గాలు అన్వేషించారు. 15 స్థంబాలు అవసరమైన చోట వేయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, గ్రామస్థులు వెంకట్రాములు, మల్లేష్, బాలయ్య, రమేష్, యాదయ్యలు పాల్గొన్నారు.

చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలుపుతున్న పామెన భీంభరత్

షాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం నగరంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం నగరంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆమెను కోరారు. ఈకార్యక్రమంలో యూత్ డివిజన్ అధ్యక్షులు పెంటారెడ్డి, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

మేడ్చల్ మున్సిపల్ పరిధి అర్చన కాలనీలో సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

సర్దార్ పటేల్‌కు ఘన నివాళి

మేడ్చల్, డిసెంబర్ 15. ప్రభాతవార్త ఃసర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని మేడ్చల్ మున్సిపాలిటిలో శుక్రవారం నిర్వయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ 4వ వార్డు పరిధి అర్చన కాలనీలోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గణేష్, ఆయా పార్టీల నాయకులు అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రేమ్‌దాస్, అర్జున్, రాఘవరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సుధాకర్ చారీ, బుచ్చిరాములు, కమలాకర్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

ఆసుపత్రి ఆధునీకరణ చేసేందుకు పనులను ప్రారంభిస్తున్న సర ్పంచ్

షాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ భువనేశ్వరీరవీందర్ అన్నారు. శుక్రవా రం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అమెజాన్ వారి సహకారంతో ఆధునికరణ చేసేం దుకుపనులు ప్రారంభించారు. త్వరలోనే 24గంటలు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని వైద్యాధికారులు సమయపాలన పాటించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాస్, అమెజాన్ ఎన్జీవోస్ సభ్యులు సుధాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్,ఎంపిటిసి

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ అనురాధబాల్‌రెడ్డి, ఎంపిటిసి పద్మ రఘుగౌడ్

కుల్కచర్ల; డిసెంబర్ 15; ప్రభాతవార్త; ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి,ఎంపిటిసి పద్మ రఘుగౌడ్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని ఇప్ప పల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ రైతులు పండించిన పంటను దూర ప్రాంతాలకు వెళ్లకుండా సొంత గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులదగ్గర తక్కువ ధరకు కొని ధాన్యాన్ని మళ్లీ ప్రభుత్వ కేంద్రంలోనే అమ్ముతారని గిట్టుబాటు ధర లబిం చాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు పినమోని చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సిములు,స్కూల్ చైర్మన్ నర్సిములు, ముదిరాజ్ సంగం అధ్యక్షుడు రామయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు జంగం మల్లయ్య, బాలకృష్ణయ్య, చిన్నయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, యల్లయ్య, మొగులయ్య, పోశయ్య, శంకర్,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హబ్ రోడ్డుకు మోక్షం

ఆదిభట్ల డిసెంబరు15,ప్రభాతార్త : ఆదిభట్ల ఐటీ హబ్ రోడ్డుకు మోక్షం లభించింది.ఏళ్ల తరబడి రోడ్డును వెడల్పు చేయకపోవడంతో అటు ఇటు రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం ఆ రోడ్డు పనులు పూర్తికాకానుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.దాదాపు పది సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఈ పనులు ప్రస్తుతం చకచగా కొనసాగు తున్నాయి. టిఎస్ఐఐసి అధికారులు ఈ రోడ్డు పునరుద్దరికరణ పనులను త్వరలో పూర్తి చేయనున్నారు.ఆదిభట్లలో టిసిఎస్ కంపెనీ ఏర్పడినప్పుటి నుండి రోడ్డు రద్దీ చాలా అధికంగా ఉండడంతో వాహనాలకు యాక్సిడెంట్లు కూడా జరుగుతుండడంతో ప్రజలు ఎప్పటికప్పుడు రోడ్డును వెడల్పు చేయాల్సిందిగా అధికారులను చాలాసార్లు కోరారు.కానీ పది సంవత్సరాల నుంచి దీన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు అలాగే కొనసాగుతూ ఉండేవి ఇప్పుడు రోడ్డు పనులు జరుగుతుండడంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.పనులను నిర్లక్ష్యం చేయకుండా తొందరలో రోడ్డు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.

రోడ్డు పక్కన వదిలేసిన మొక్కలు

ఆదిభట్ల డిసెంబరు15,ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో అవుటర్ రింగ్ రోడ్డు మరియు సర్వీస్ రోడ్డు పక్కన హెచ్ఎండిఏ అధికారులు మొక్కలు నాటారు.అయితే మిగిలిన మొక్కలను నర్సరీకి తరలించకుండా ఎక్కడ పడితే అక్కడ వదిలేసారని పలువురు వాపోయారు.అలా వదిలేసిన మొక్కలు చాలా వరకు వాడిపోవడంతో హెచ్ఎండిఏ అధికారులు మొక్కలను మొక్కుబడి అని నాటుతున్నారని ఆరోపిస్తున్నారు.ప్రజాదానం దుర్వినియోగం అవుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిగిలిన మొక్కలను నర్సరీకి తరలించగలరని అధికారులకు విన్నప్పం చేస్తున్నారు.

నేడు నల్లవెల్లిలో విద్యుత్ అంతరాయం: ఏఈ

యాచారం డిసెంబరు15,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో 11కెవి ఫిడర్ విద్యుత్ మరమ్మతుల కారణంగా అంతరాయం కలగనుందని ఏఈ సందీప్ కుమార్ ప్రకటనలో తెలిపారు.రైతులు,గృహ అవసర వినియోగదారులు,చిరు వ్యాపారులు అంతరాయానికి అనుగుణంగా పనులు నిర్వర్తించుకొని సహకరించగలరని కోరారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 6 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకమ్మగూడ ఉప సర్పంచ్

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఉప సర్పంచ్ మధుగౌడ్

నందిగామ డిసెంబరు15,ప్రభాతవార్త : నందిగామ మండలం వెంకమ్మగూడ ఉప సర్పంచ్ మొగిలిగిద్ద మధు గౌడ్ శుక్రవారం ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీఓ చేరినట్లు మొగిలిగిద్ద మధు గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగును నింపుతున్నాయని స్పష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మధు గౌడ్‌ను ఉమ్మడి మండల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ సాదార పూర్వక స్వాగతం పలికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు.

కేతకి ఆలయంలో పర్యావరణ శాఖ అధికారి పూజలు

ఝరాసంగం, డిసెంబరు 15,ప్రభాతవార్త: మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలవున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవా రం పర్యావరణ శాఖ కంట్రోల్ బోర్డు సభ్యులు కృష్ణ ఆదిత్య శ్రీరామ్ శెట్టి దర్శించుకున్నారు.ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా స్వామి వారికి కృష్ణ ఆదిత్య శ్రీరామ్‌శెట్టి అభిషేకం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అధికారిని ఆశీర్వచనాలుచేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా సంక్షేమ అధికారిణి కేతావత్ లలితకుమారి

దివ్యాంగుల ఆటల పోటీలను తిలకిస్తున్న అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ సూర్తి ప్రదాతలుగా నిలువాలని జిల్లా సంక్షేమ అధికారిణీ కేతావత్ లలిత కుమారి అన్నారు.అంతర3ఆజ్ఞతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని(3 డిసెంబర్ 2023)ను పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగులు,వయోవృద్దుల సంక్షేమ శాఖ అద్వర్యంలో జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అధికారిణీ మాట్లాడుతు ఈరోజు దివ్యాంగులను జూనియర్స్(10 నుంచి 16 సంవత్సరాలు),సీనియర్స్ (17 నుంచి 35 సంవత్సరాలు) రెండు విభాగాలుగా విభజించి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.షాట్‌పుట్,జావలిన్ త్రో,రన్నింగ్,చెస్,క్యారమ్స్,వీల్‌చైర్స్ తదితర ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం మాట్లాడుతు సమాజంలో దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు.అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసే వ్యక్తులు విజయాలను సాధిస్తే,ప్రతికూలతలను అదిగమిస్తూ అసమాన విజయాలను సాధించే దివ్యాంగులు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని అన్నారు.దివ్యాంగుల తల్లిదండ్రుల కన్న టీచర్లు,గార్డియన్‌లు పిల్లలకు తోడుగా నిలిచివారికి సకాలంలో సరైన ప్రోత్సహాన్ని అందిస్తూ దివ్యాంగులను ముందుకు నడిపించాలని ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా అధారపడకుండా తమ కాళ్ళపై తామే నిలబడాలని మనోస్థైర్యం పెరుగడమే కాక వారిలో ఉన్న ఆత్మస్థైర్యానికి ఇలాంటి అట పోటీలు నిర్వహించడం వల్ల వాళ్ళలో ఉన్న అభద్రత భావం పోతుందని,అంతేగాక ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున దివ్యాంగులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ వారిని అన్ని విధాల ప్రోత్సహిస్తూ దివ్యాంగులలో ఆత్మగౌరవాన్ని మరింత పెంచి సమాజంలో దివ్యాంగుల పట్ల చూపిస్తున్న వివక్షతను పారద్రోలేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా స్థాయి ఆటల పోటీల్లో పాల్గొన్న వారందరు రాష్ట్ర స్థాయిలో కూడ అద్భుత విజయాలను సాధించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి హనుమంతరావు మాట్లాడుతు జిల్లాలోని దివ్యాంగులందరికి జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని,ఇలాంటి వేడకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా తమ కాళ్ళపై తామే నిలబడాలని కోరుకోవడమే కాక వారిలో ఆత్మస్థైర్యానికి ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం నిదర్శనమని కొనియాడారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ నర్సిములు,చైల్డ్ డివలప్‌మెంట్ అఫీసర్స్ ప్రియదర్శిని,జయరాం,రేణుక,వెంకటేశ్వరమ్మ,సీనియర్ అసిసేంట్ జహిరుద్దిన్,ఎడ్యూకేషన్ డిపార్మెంట్‌కు చెందిన పీఈటీలు,జిల్లాకు చెందిన దివ్యాంగులు,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ సిబ్బంది తదితరులు హాజరైయ్యారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్అండ్‌బీ ఎస్ఈ

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అర్అండ్‌బీ ఎస్ఈ,డీఈలు

కొడంగల్,డిసెంబర్ 15ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని అర్అండ్‌బీ ఎస్ఈ వసంతనాయక్,డీఈ సురేందర్‌లు పరిశీలించారు. శుక్రవారం పట్టణంలోని సన్‌సిటీ కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలమానికి చేరుకున్న అధికారులు కార్యాలయంలోని గదులను పరిశీలించారు.అలాగే క్యాంప

మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలికల రక్షణ-బాలికల చదువుపై అవగాహన కల్పించిన దృశ్యం

బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త

బాలికలు రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం (భేటి బచావో-భేటి పడావో) కార్యక్రమాన్ని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని మండల ప్రజా పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల మల్కాజ్‌గిరిలో భేటి బచావో-భేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మహిళా సాధికారత కేంద్రం వారు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థినిలకు అవగాహన కల్పించటం జరుగుతుంది. అయితే బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రియాంక పేర్కొన్నారు. బాలికలు తమ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని, పిల్లలు మంచి పోషక ఆహారాన్ని తీసుకుని భవిష్యత్‌లో గొప్పగా ఎదగాలన్నారు. అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగ చూడాలని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ప్రియాంక, జెండర్ స్పెషలిస్ట్ వాసవి, సవిత పైనాన్షియల్ లిటరసీ శ్రావణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుకన్య సమృద్ధి యోజన, ప్రభుత్వ స్కీమ్స్, బాలికలకు బాలికల మైన్డ్‌సుచవల్ హైజీన్ గురించి వివరించారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఫోక్సో చట్టాలు, చైల్డ్ లైన్, హిల్స్ లైన్ నెంబరు 100, 181, 1098, 14567, 155326పై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత బృందం సభ్యులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం వారు పాల్గొన్నారు.

గుండెపోటుతో మరణించిన టెక్నికల్ అధికారికి శ్రద్ధాంజలి

సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

కొత్తూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :

గుండెపోటుతో మరణించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అధికారి సుబ్బారావుకు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. కొత్తూర్ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న అధికారి సుబ్బారావు ఇటీవల గుండెపోటు రావడంతో మృతి చెందిన విషయం విధితమే. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సుబ్బారావు చిత్రపటానికి ఎంపీడీవో శరత్‌చంద్రబాబుతో కలిసి ఎంపీపీ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉద్యోగ వృత్తిలో ఏ రోజు కూడా తలంపులు లేకుండా తను వృత్తిలో ప్రాధాన్యత ఇస్తూ తోటి ఉద్యోగులకు అండగా ఉన్న వ్యక్తి నేడు మరణించడం చాలా బాధాకర విషయమన్నారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాడసానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

బొప్పనారంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రారంభం

బొపునారం గ్రామంలో దేవుళ్ళ ఊరేగింపు ఽ కొనసాగిస్తున్న గొల్ల కురుమ సంఘం గ్రామస్తులు

బంట్వారం,డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని బొపునారం గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రారంభమస కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు శుక్రవారం డోలు వాయిద్యాల మధ్య ప్రారంభించారు మూడు రోజులుగా జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు దేవుళ్ళ ఊరేగింపు గణపతి పూజ గౌరీ పూజ భజన కార్యక్రమంల ఽ నిర్వహించగా శనివారం దేవుళ్ళ స్నానం హోమం శయాదివాసం భజన కార్యక్రమం నిర్వహిస్తారు. చివరి రోజు దేవత విగ్రహాల ప్రతిష్టాపన బోనాల ఽ ఊరేగింపు అనంతరం ఒగ్గ కథ కార్యక్రమాల ఽ నిర్వహించ ఽన్నట్లు ఆహ్వాన కమిటీ గొల్ల కురుమ, యాదవ సంఘం తెలియజేశారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం సహితం ఉంటుందని చెప్పారు.

సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలి

ధారూర్ డిసెంబరు15,ప్రభాతవార్త : పంటలు పండించే రైతులు తప్పనిసరిగా రసాయనిక ఎరువుల వినియోగానికి స్వస్తి చెప్పి సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా పంటలు పండించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్ అన్నారు.ధారూర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ సుభాష్ పాలేకర్ గారి పరిశోధన కృషి వ్యవసాయ క్షేత్రంలో గో ఆధారిత విధానంతో పండించే పంటలపై వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జీరో బడ్జెట్ సేంద్రీయ వ్యవసాయ సహజ పద్ధతులు ఉపయోగించి భూమిని భూసారాన్ని కాపాడి భవిష్యత్తు తరాలకు బంగారు నేలను అందించి నాణ్యమైన పంటలు పండించాలని రైతన్నకు పిలుపునిచ్చారు.మట్టిని అన్నపూర్ణ దేవిగా కొలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విజయ రామ్,ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ ప్రతినిధులు, సహాయకులు,రైతన్నలు పాల్గొన్నారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

టేక్మాల్, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని 942 మంది రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆహ్వానం వ్యవసాయాధి కారి రాంప్రసాద్ తెలిపారు. రైతుబంధుకు కొత్తగా 519మంది రైతుల, వానకాలం సీజన్‌కి 423 రైతులు దరఖాస్తు చేసుకోలేదన్నారు. మొత్తం 942 మంది రైతులు రైతుబంధుకు అర్హులన్నారు. రైతులు టేక్మాల్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లను తీసుకెళ్లి నమోదు చేసుకోవాలన్నారు.

కేశవరం గ్రామాన్ని సందర్శించిన జిల్లా సిపిఎం నాయకుల బృందం

శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త

కేశవరం గ్రామాన్ని జిల్లా సిపిఎం నాయకుల బృందం శుక్రవారం సందర్శించింది. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో గిరిజనుల భూములను లాక్కున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డిపై వారి ఆరోపణల నేపథ్యంలో గిరిజనులు పోలీసులను ఆశ్రయించటంతో జిల్లా సిపిఎం నాయకుల బృందం ఆ భూములను సందర్శించి పరిశీలించింది. ఈ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేమాండ్ చేశారు. గిరిజనులను బెదిరించి వారసత్వ భూములను తీసుకున్నట్లు ఈ విషయంపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని కుత్బుల్లాపూర్, మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, ఘట్‌కేసర్ మండలాల్లో పలు చోట్ల కబ్జాలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయని అసైన్డ్ భూములు కొనకూడదు. అమ్మకూడదని తెలిసినా కొనుగోలు చేయటం శోచనీయమని వారు అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోదు..గిరిజనులు వారసత్వంతో భూములు వస్తున్నా వారికి న్యాయం చేయకుండ అక్రమాలకు దిగుతున్నారని వారు ఆరోపించారు. వివాదస్పదంగ ఉన్న భూములను పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. దీనిలో జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యంతో పాటు సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.శ్రీరామ్‌నాయక్, ఎం.శోభన్‌నాయక్, జిల్లా నాయకులు జె.చంద్రశేఖర్, ఏ.అశోక్, ఎం.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

కేశవరంలోని గిరిజనులకు సంబంధించి భూములను సందర్శించి పరిశీలించిన జిల్లా సిపిఎం నాయకుల బృందం

మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందన

కేశవరంలోని ఈ భూములతో నాకు ఎలాంటి సంబంధం లేదని, తాను గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూకబ్జాలకు పాల్పడలేదని, తనపై చేసిన ఫిర్యాదులో ఎలాంటి వాస్తవం లేదని, పిఎస్‌లో తనపై కేసు నమోదు అయినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి స్పష్టం చేశారు.

అట్టహాసంగా జిల్లా మెథడిస్ట్ క్రిస్మస్ వేడుకలు

మెథడిస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మెథడిస్ట్ హైదరాబాద్ రీజియన్ కాన్ఫెరెన్స్ బిషప్ ఎంఏ డానియల్, మొయినాబాద్ జిల్లా మెథడిస్ట్ అధికారి రెవ.పి.విజయరావు తదితరులు

మొయినాబాద్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: మొయినాబాద్ మండల కేంద్రంలోని మెథడిస్ట్ గ్రౌండ్‌లో మొయినాబాద్ జిల్లా మెథడిస్ట్ ఆధ్వర్యంలో జిల్లా క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. క్రిస్మస్ డిసెంబర్ మాసంలో ప్రతిఏటా జరుపుకునే ఆనవాయితీ క్రిస్మస్ సంబురాల్లో భాగంగా జిల్లా క్రిస్మస్ వేడుకలను 29 గ్రామాల మెథడిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. మొయినాబాద్ జిల్లా మెథడిస్ట్ అధికారి రెవ.పి.విజయరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెథడిస్ట్ హైదరాబాద్ రీజియన్ కాన్ఫెరెన్స్ బిషప్ ఎంఏ డానియల్, ఆశా డేనియల్, ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ విలియం, ఆర్ కుమార్, హెచ్‌ఆర్‌సి కాన్ఫరెన్స్ ట్రెజరర్ రెవ.ఎ.స్టీవెన్, హెచ్‌ఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ రెవ.సిజి దయానంద్, హెచ్‌ఆర్‌సి బెనువలెన్స్ ట్రెజరర్ ఈ.రాజప్రవీణ్, హెచ్‌ఆర్‌సి ప్రాపర్టీ కమిటీ చైర్మన్ విడి సామ్యూల్, హెచ్‌ఆర్‌సి యూత్ ప్రెసిడెంట్ వినయ్‌రాజ్, హెచ్‌ఆర్‌సి యూత్ డైరక్టర్, పాస్టర్ రెవ.జోయల్ ఇమ్మానియేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిషప్ డేనియల్ ప్రసంగిస్తూ క్రీస్తు కలిగినటువంటి ప్రేమను క్రైస్తవ బిడ్డలుగా ప్రతి ఒక్కరం కలిగి ఉండాలని క్రీస్తు ప్రేమను ఆయన సువార్తను ఈ సమాజానికి తెలుపాల్సిన అవసరం, బాధ్యత క్రైస్తవ బిడ్డలుగా మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం పాస్టర్లకు క్రిస్మస్ గిఫ్టులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు షాబాద్ దర్శన్, డప్పురాజు, ఎల్ ప్రవీణ్, మొయినాబాద్ మెథడిస్ట్ ఎంఎైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాడిగళ్ల ప్రణయ్‌కుమార్, అద్వయిజర్లు చేవెళ్ల ప్రభు చరణ్, బోడ రాహుల్, చిల్కూర్ ప్రభాకర్, ప్రేమ్‌కుమార్, దేవకుమార్, వార్డు సభ్యుడు వెంకటేష్, టిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అల్లూరు రమేష్, మాది ఎంఎైఎఫ్ సభ్యులు హైదర్, షాకోట్, ప్రశాంత్, దేవాదానం, శ్రీధర్, ఆయా గ్రామాల మెథడిస్ట్ సంఘ సభ్యులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు

-కుమ్మెరలో కబ్జాకు గురైన దేవాదాయ శాఖ భూమి స్వాధీనం చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా

చేవెళ్ళ, డిసెంబరు 15, ప్రభాతవార్త

చేవెళ్ల మండలంలో ప్రభుత్వ భూములను, దేవాలయ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకొవడంతో పాటు క్రిమినల్ కెసులను నమోదు చేస్తామని చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా హెచ్చరించారు. చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 195 లో 5 ఎకరాలు 5 గుంటలు, సర్వే నంబర్ 196లో 3 ఎకరాల 12 గుంటల భూమిని పలువురు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జా చేశారని, కబ్జాదారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ. దేవాదాయ భూమిని కాపాడాలని కుమ్మెర సర్పంచ్ బానుతేజ చేసిన పిర్యాదుకు స్పందించిన తహసీల్దార్ క్రిష్ణా శుక్రవారం సర్వే చేయాలని రెవెన్యూ సిబ్బందిని అదేశించారు. ఆర్ఐలు రాజేష్,పవన్, సర్వేయర్ మల్లేష్‌లు, దేవాదాయ శాఖ అధికారులు నరేందర్ గ్రామ సర్పంచ్ బానుతేజ,ఉప సర్పంచ్ శ్రీనివాస్‌ల సమక్షంలో సర్వే చేశారు. గ్రామంలోని ప్రభుత్వ భూ ములను తహసీల్దార్ క్రిష్ణా హద్దు రాళ్లను గుర్తించి సర్వే

కుమ్మెరలో కబ్జాకుగురైన భూమిని స్వయంగా తహసీల్దార్ క్రిష్ణా,ఆర్ఐలు పవర్, రాజేష్,సర్వేయర్ మల్లేష్‌లతో కలిసి సర్వే చేస్తున్న తహసీల్దార్ క్రిష్ణా

చేయించారు.

రెవెన్యూ అధికారుల. రికార్డులల్లో ప్రభు త్వ భూమి, దేవాదాయ శాఖకు చేందిన భూమిగా నమోదైందని, అక్రమంగా రిజిస్ట్రేషన్‌ను చేసుకున్న రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి భూమికి హద్దు రాళ్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా బోర్డును ఏర్పాటు చేశారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి 8 ఎకరాల 17 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు స్వాదీనం చేసుకున్నారు.ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడిన వారు ఎంతటి వారైన చర్యలు తీసుకుంటామని, కబ్జా దారులపై క్రిమినల్ కెసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కొర్యక్ర మంలో గ్రామమస్తులు గోపాల్, లక్ష్మీనారి, శ్రీశైలం, రాములు, అనిల్ కుమార్,హరిక్రిష్ణా, మల్లారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

కుల్కచర్ల రోడ్డుకు మోక్షం లభించేనా?

బిజేపి మండల పార్టి అద్యక్షుడు గాదె మహిపాల్

కుల్కచర్ల;డిసెంబర్15;ప్రభాతవార్త; ప్రస్తుత ప్రభుత్వంలోనైన రోడ్డు పనులకు మోక్షం లభించాలని బిజేపి మండల పార్టి అద్యక్షుడు గాదె మహిపాల్ ముది రాజ్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత పాలకులు అదికారుల నిర్లక్ష్యం కారణంగా కుల్క చర్ల రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి ప్రజలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు.2సంవత్సరాలక్రితం కుల్కచర్ల ప్రదాన చౌరస్తా నుండి చిన్నగేట్ మీదుగా చౌడాపూర్ రోడ్డులోని పెట్రోల్ పంపు వరకు రోడ్డు పనులు ప్రారంబించారని ఎన్నో సార్లు ఉద్యమాలు చేసిన తర్వాత ఒక వై పు రోడ్డు వేసి అర్ధాంతరంగా ఆపివేశారని కంకర తేలిన రోడ్డుపై నిత్యం పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.వేసిన సిమెంటు రోడ్డు పై ఇసుక పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదాలు స్కిడ్ అయ్యి దవాఖాన పాలైన సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు.ట్రాక్టర్ వెలుతుండగా కంకర రాయి ఎగిరి నడుచుకుంటూ వెళుతున్న మహిళ తలపై పడి 8కుట్లు పడిన సంఘటన మరువకముందే మరో నలుగురు తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకు న్నారని దీనికి ప్రత్యక్ష ఉదాహరణ భాదితులకు ప్రథమ చికిత్స అందించిన డా.జానకీరాం అని తెలిపారు.ఇవే కాక ఇతర హస్పిటల్స్,ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లోనూ పదుల సంఖ్యలో చికిత్స తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,నిరసన తెలుపతుండగా పోలీసులు,అదికారులు త్వరలోనే వేయిస్తారని న చ్చుచెప్పుతున్నా రని ఆచరణకు మాత్రం ముందుకు రావడం లేదని అన్నారు.రోడ్డుకు ఆనుకొని వున్న దుకాణాలలోకి వాహనాల ధూలి వల్ల వస్తువులు పాడవడమే కాకుండా అనారోగ్యానికి గురి అవుతున్నారని తెలిపారు.కొత్తగా ఏర్పాటైన ప్రబుత్వంలో నైనా త్వరితగతిన రోడ్డు పనులు పూర్తవుతాయని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు.

కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

పుల్కల్, డిసెంబరు 15, ప్రభాతవార్త: సుల్తాన్‌పూర్‌లోని జెఎన్‌టియు హెచ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహకు అఖిల భారత విద్యార్థి పరిషత్ సంగారెడ్డి జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అందించే భోజనం నాణ్యతగా ఉండటం లేదన్నారు. ఫలితంగా విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని చెప్పారు. కళాశాలలో మౌలిక సదుపాయలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. కళాశాలకు 161 ఎకరాల భూమి ఉన్నా యూనివర్సిటీ గుర్తింపు కలిగినప్పటికి అక్కడ క్రీడాప్రాంగణం, సిట్టింగ్ గార్డెన్ లేకపోవడం విస్మయాన్ని కల్గిస్తోందన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించామన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఆకాష్, తనాజీ, నిఖిల్, వెంక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో నిరంతరం వెలుగుతున్న లైట్లు

న్యాల్‌కల్, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలో విద్యుత్ అధికారుల నిర్ల క్ష్యం మూలంగా వీధి దీపాలు నిరంతరం (రౌండ్ ద క్లాక్) వెలుగుతూనే ఉన్నాయి. అవసరం లేని సమయాల్లో దీపాలను ఆర్పేసి విద్యుత్ ఆదా చేయాలని చెప్పే అధికారులు తమ నిర్లక్ష్యం, పట్టింపులేనితనం మూలంగా విద్యుత్ సరఫరా వృధాఅవుతున్నా పట్టించు కోకపోవడం విస్మయాన్ని వ్యక్తం చేస్తోంది. న్యాల్‌కల్‌లో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లు రాత్రి, పగలు, ఉదయం అని తేడా లేకుండా నిరంతరం విద్యుత్ వెలుగుతూనే ఉండటంతో విద్యుత్ వినియోగం వృధా అవుతోందని గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపీ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ

జాతీయరహదారిలో ఆర్‌యూబీలను నిర్మించాలని వినతి

-రైల్వే, ఎన్‌హెచ్‌శాఖల మంత్రులకు ఎంపీ లక్ష్మణ్ లేఖలు

ఘట్‌కేసర్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) జనాభా పరంగా శరవేగంగా విస్తరిస్తున్న ఘట్‌కేసర్ మండలంలోని జాతీయరహదారిలో పలు చోట్ల ఆర్‌యూబీలను నిర్మించి ఎంఎంటీఎస్ రైలును నడపాలని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి రాజ్యసభసభ్యులు-బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కోవ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఐటీ సంస్థలు, ప్రైవేటు పరిశ్రమలతో ఇక్కడి ప్రాంతం నిత్యం లక్షణమంది రాకపోకలు సాగిస్తున్నారని ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి రాక ప్రయాణాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయరహదారి (163) ఘట్‌కేసర్ మండలం మీదుగా వెళ్తుందని జనాలు రహదారి దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని, మైసమ్మగుట్టకాలనీ రోడ్డు, అన్నోజీగూడ ఎన్‌టిపిసి చౌరస్తాల వద్ద ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆర్‌యూబీల నిర్మాణం చేయాలని, ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ రైళ్లు నడపాలని దిల్లీలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఎంపీ లక్ష్మణ్‌ను కలిసి వినతిప త్రం అందజేయగా ఆయన స్పందించి కేంద్ర ఉపరితల రావాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీకి, రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్‌లకు లేఖలు రాశారు. తాను సమర్పించిన వినతులకు కేంద్ర మంత్రులు తప్పకుండా స్పందించి సమస్య పరిష్కారానికి చర య్‌లు తీసుకుంటారని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

మార్కెట్ కమిటి చైర్మన్ రేసులో అడ్వకేట్ సిహెచ్ బాలముకుందం

కుల్కచర్ల;డిసెంబర్15;ప్రభాతవార్త; మరికొద్ది రోజుల్లో నియమించబోయే కుల్కచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ పదవి దక్కించుకునేందుకు అడ్వకేట్ బాలముకు ందం సుముకంగా ఉన్నట్టు విస్వసనీయ వర్గాల సమాచారం.గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తన నివాసంలో కొందరు కాంగ్రెస్ పార్టి నాయకులు ఆయనను కలిసినట్టు తెలిసింది.ఈ విషయమై ఆయనను సంప్రదించగా కమతం రాంరెడ్డి మంత్రిగా కోనసాగుతున్న కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో కొన సాగుతూ కాంగ్రెస్ పార్టి అభివృద్ధికి చురుకైన పాత్ర పోషించానని కుల్కచర్ల మండలంలోనే సీనియర్ నాయకుడుగా పార్టి అధికారంలో ఉన్నా లేకున్నా ప్ర జలకు ప్రజలకు సేవలందిస్తున్నా నని తెలిపారు.తెలంగాణ ప్రదాత సోనియాగాంది చలవతో డైనమిక్ సిఎం రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణలో యరోసారి అధికార పగ్గాలు చేపట్టిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టి హయాంలో ఆరు గ్యారంటీలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు సిద్దంగా ఉందని ఆయన తెలిపారు.సీనియర్ నాయకుడుగా మార్కెట్ కమిటి చైర్మన్ పదవి ఆశించడం సమంజసం అని ఆయన అన్నారు.

మంత్రులను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంత్రులకు శుభాకాంక్షల వెల్లువ

చేవెళ్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త : నూతనంగా ఎన్నికైన రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీహరియాదవ్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మధు యాష్కి, మహేష్‌కుమార్ గౌడ్‌లను శుక్రవారం చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు నగరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు అందచేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్,పిసిసి అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, సమన్వయ కమిటి అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండుయాదవ్,చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పెంటారెడ్డి,వల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సింలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ముఖద్వారానికి భూమిపూజ

మక్తమాధారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ముఖద్వారానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

కడ్తాల్, డిసెంబరు 15 ప్రభాతవార్త : కడ్తాల్ మండలం మక్తమా ధారం గ్రామంలో కొలువుదీరిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ముఖద్వారం నిర్మాణానికి స్థానిక మాజీ సర్పంచ్ యాట నర్సింహ ముదిరాజ్ ముందుకు వచ్చారు. సొంత ఖర్చులతో ఆలయ ముఖద్వారం నిర్మాణం చేపట్టనున్నారు. శుక్రవారం ఆలయ ధర్మకర్త వింజమూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారి వద్ద గ్రామస్తులు, యాట నర్సింహ భూమిపూజ చేశారు. హైదరాబాద్ నగర శివారులో ఉన్న మక్తమాదారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం దినదిన అభివృద్ధి చెందుతూ భక్తుల కొంగు బంగారంగా నిలిచింది. ఆలయ అభివృద్ధిలో భాగంగా ముఖ ద్వారం నిలిచింది. ఆలయ అభివృద్ధిలో భాగంగా ముఖద్వారం నిర్మాణం చేపడుతున్నట్లు యాట నర్సింహ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సులోచన సాయిలు, ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, ఉపసర్పంచ్ గణేష్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు ఆర్కోటం బాల్‌రాజ్, నాయకులు నర్సింహగౌడ్, యాద గిరి, జర్నలిస్టు రామకృష్ణ, చెన్నయ్య, ప్రభాకర్, మహెందర్, నారాయణగౌడ్, కృష్ణయ్య, సాయిలు, రమేష్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లవల్లి శంకర్ (పాతచిత్రం)

అతివలకు వరంలా మారిన ఉచిత బస్సు సౌకర్యం

ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు, విద్యార్థినీలు

షాద్‌నగర్, డిసెంబర్ 15, (ప్రభాతవార్త) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా పాలన చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకరనయం కల్పించే పథకాన్ని తీసుకురావడంతో గ్రామీణ ప్రాంత మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేడు రాష